మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

15.03.2025 శనివారం Saturday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 331 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar



## సన్ రైజర్స్ హైదరాబాద్ సత్తా చాటేనా



04

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



04

# పాక్ రైలు హైజాక్ భారత్‌కు ముడి

తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి ఇతరులపై బురదజల్లడం దాయాది పాకిస్థాన్‌కు ఫ్యాషన్‌గా మారిపోయింది. ఇటీవల జరిగిన రైలు హైజాక్ ఘటనను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసిన పాకిస్థాన్.. బలూచిస్థాన్ తిరుగుబాటుదారుల వెనుక న్యూఢిల్లీ హస్తం ఉందని కారుకూతలు కూసింది. ఈ ఘటనను భారత్‌కు ముడిపెట్టి మరోసారి విషం చిమ్మే ప్రయత్నం చేసింది. పొరుగుదేశాల్లో అస్థిరతకు భారత్ కృషి చేస్తోందని అవాకులు చెవాకులు పేలిన పాక్‌కు భారత్ దిమ్మదిరిగే జవాబు ఇచ్చింది. అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో మొత్తం ప్రపంచానికి తెలుసని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందించారు.

జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఘటనపై ఆరోపణలు

కారుకూతల దాయదికి దిమ్మదిరిగే కౌంటర్

ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి

# కొలిక్కిరాని తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి

### బీసీ నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు

### జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు?

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ బీజేపీ పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది. రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావులతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. అధిష్ఠానం ఎవరిని నియమిస్తుందో వేచి చూడాలి.









# భానుడి భగభగలు

### 40కి పైగానే గరిష్ఠ ఉష్ణోగ్రతలు

- శనివారం 42కు చేరే అవకాశం
- మార్చ్ 19 వరకు హీట్ వేవ్
- నాలుగు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- హైదరాబాద్ వాతవారణ శాఖ

**హైదరాబాద్ జనతా న్యూస్:** ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉగాది అయినా దాటకముందే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. శనివారం 42 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని హైదరాబాద్ వాతవారణ శాఖ తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలతోపాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండగా, ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయంటూ తెలిపింది. కాగా మార్చ్ 19 వరకు రాష్ట్రంలో ఈ హీట్ వేవ్ కొనసాగుతుందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. రానున్న రెండురోజులపాటు రాష్ట్రంలో ఎల్లో అలర్ట్ విడుదల చేశారు.

04

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసి రూపాయి తేలేదు

### రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు



03

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు.



# చట్టసభలంటే విలువ లేని బీఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి.. నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

02

# స్కూల్ ఆడపిల్లలే టార్గెట్!

- వరంగల్‌లో కిలేడీ అరాచకాలు
- మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- బాలిక మిస్సింగ్ కేసుతో వెలుగులోకి



## పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి



పోలీసుల చిత్రహింసలతోనే చనిపోయాడని ఆరోపణ

03

# తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మార్చి 14 :** తెలంగాణలో గ్రూప్ -3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. గతేడాది నవంబర్‌లో జరిగిన ఈ పరీక్షలు రాసిన అభ్యర్థుల మార్కులతో పాటు జనరల్ ర్యాంకుల జాబితాను టీజీపీఎస్సీ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించింది. అలాగే, గ్రూప్-3 పరీక్ష తుది కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లతో పాటు ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. రాష్ట్రంలో 1,365 గ్రూప్-3 ఉద్యోగాలకు 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా, గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో మూడు పేపర్లుగా జరిగిన ఈ పరీక్షలకు కేవలం 50.24 శాతం మంది మాత్రమే హాజరయ్యారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా గ్రూప్-3 ఫలితాలను విడుదల చేసింది. అలాగే, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను మార్చి 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను మార్చి 19న ప్రకటించనున్నారు.

# మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

## మరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు

**హనుమకొండ, మార్చి 14 :** హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

# మా బంగారం తుప్పు పడుతోంది

## మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్.. తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, మార్చి 14 :** ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.

# నటి రన్యారావుకు చుక్కెదురు

## బెయిల్ పిటిషన్ తోసిపుచ్చిన కోర్టు


**బెంగళూరు,మార్చి14 :** కన్నడ నటి రన్యారావుకు చుక్కెదురయ్యింది. దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకువస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన కన్నడ నటి రన్యారావుకు చుక్కెదురైంది. ఆమె బెయిల్ అభ్యర్థనను ఆర్థిక నేరాల విచారణ కోర్టు శుక్రవారంనాడు తోసిపుచ్చింది. ఈ కేసులో రెండో నిందితుడైన తరుణ్ కొండూరు బెయిల్ అభ్యర్థను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కోర్టు విచారించ నుంది. మార్చి 3న దుబాయ్ నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రన్యారావును డీఐర్ఐ అధికారులు అదుపులోనికి తీసుకున్నారు. ఆమె నుంచి రూ.12.56 కోట్ల అక్రమ బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బెయిలు కోరుతూ ఆమె దాఖలు చేసుకున్న పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరుగగా, ఆమెకు బెయిల్ ఇవ్వరాదని కోర్టును డీఆర్ఐ కోరింది. బెయిలుపై ఆమెను విడుదల చేస్తే ప్రస్తుతం జరుగుతున్న విచారణకు అవరోధం కలుగుతుందని, సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశాలున్నాయని వాదించింది. ÷ఖనికి ముందు, డీఆర్ఐ విచారణలో తన పట్ల అధికారులు అనుచితంగా ప్రవర్తించారని, మానసికంగా వేధించారని, బెదిరించారని రెన్యారావు ఇటీవల కోర్టు విచారణలో ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను డీఆర్ఐ తోసిపుచ్చింది. రన్యారావును అదుపులోకి తీసుకున్నప్పుడు, విచారణ జరిపినప్పుడు రికార్డు చేశామని, చట్టబద్ధంగా, గౌరవప్రదంగా విచారణ జరిపామని తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారుల పాత్ర గుర్తించే దిశగా సిబీఐ దర్యాప్తు జరుపుతుండగా, మనీలాండరింగ్ కోణం నుంచి ఈడీ రంగంలోకి దిగి బెంగళూరు సహా పలు చోట్ల దాడులు చేపట్టింది. మరోవైపు, రెన్యారావు వ్యవహారంలో ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రారావు పాత్ర ఏమేరకు ఉందనే దానిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక సీనియర్ అధికారిని నియమించింది.



# పాక్ రైలు హైజాక్ భారత్‌కు ముడి

## కారుకూతల దాయదికి దిమ్మదిరిగే కౌంటర్

## ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి 14:** బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘనిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసిపుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

# దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

## సంభాల్‌లో 46 ఏళ్ల తరవాత సంబరాలు



**లక్నో, మార్చి 14:** దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగుళకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మత అల్లర్లు నగరాన్ని కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్స్‌లు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. సంభాల్‌లోని వివాదాస్పద జామా మసీదుతో పాటు మరో 10 మసీదులను టార్పలిన్లతో కప్పారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య రెండు మతాల పండుగలు సామరస్యంగా జరుపుకున్నారు.

# బాలయ్య ఇంటిముందు కారు బీభత్సం

హైదరాబాద్, మార్చి 14 : నగరంలోని జూబ్లీహిల్స్‌లో సినీనటుడు బాలకృష్ణ ఇంటి వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్-1 లో బాలయ్య ఇంటి ముందున్న ఫుట్‌పాత్ పైకి శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు వేగంతో దూసుకెళ్లి ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమైంది. అయితే, కారు డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఆ కారు.. మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా చెక్‌పోస్ట్ వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.



# పాక్ మసీదులో పేలుడు

## పలువురికి గాయాలు

**ఇస్లామాబాద్, మార్చి 14:** బలోచిస్థాన్‌లో బీఎల్ఏ ఉగ్రవాదులు రైలు హైజాక్ చేసి పదుల సంఖ్యలో ప్రయాణికులను ఊచకోత కోసిన ఘటన ఇంకా సద్దుమణగక ముందే పాకిస్థాన్‌లో రంజాన్ పండుగ వేళ మరో దుశ్చర్య చోటుచేసుకుంది. ఖైబెర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్‌లోని సౌత్ వజరిస్థాన్ మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మధ్యాహ్నంపేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో చిన్నపిల్లలతో సహా నలుగురు గాయపడ్డారు. రాజకీయ పార్టీ జమాయిత్ ఉలేమా ఇస్లామ్ నేత అబ్దుల్లా నదీమ్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ పేలుడుకు అగంతకులు పాల్పడినట్టు అధికారులు చెబుతున్నారు. పేలుడు ఘటనలో అబ్దుల్లా నదీప్ తీవ్రంగా గాయపడటంతో అతన్ని, ఇతర క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంతవరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు.గత నెలలో నౌషెరా జిల్లాలోని దారుల్ ఉలూమ్ హఖ్కాని సెమినరీ జరుగుతుండగా ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో జేయూఐ-ఎస్ నేత మౌలానా హమిదుల్ హఖ్ హుఖ్కాని సహా ఆరుగురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. దీనికి ముందు 2023 జనవరి 30న పెషావర్ పోలీస్ లైన్స్ ఏరియాలో జరిగిన బాంబు పేలుడులో 59 మంది మృతి చెందగా, 157 మంది గాయపడ్డారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన టెక్ దిగ్గజాలు

**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశ ప్రజలు మరీ ముఖ్యంగా యువత, చిన్నారులు హోలీని ఎంజాయ్ చేస్తున్న వేళ, ఈ పండగను పురస్కరించుకొని ప్రముఖ టెక్ సంస్థలు యాపిల్, గూగుల్ సీఈఓలు టిమ్‌కుక్, సుందర్ పిచాయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'హోలీ పండగ చేసుకుంటున్నవారందరికీ శుభాకాంక్షలు' అని పోస్టు పెట్టిన కుక్.. ఐఫోన్‌లో తీసిన ఫొటోను షేర్ చేశారు. ఆనందోత్సాహాలతో పండగ చేసుకుంటున్న ఓ అమ్మాయి చిత్రమది. భారత్‌లో హోలీ సంబరాలను గూగుల్ పిక్సెల్ ఫోన్‌లో బంధించిన దృశ్యాలను సుందర్ పిచాయ్ షేర్ చేశారు. ఇక, టిమ్ కుక్ షేర్ చేసిన అమ్మాయి పేరు కుశాగ్రా తివారీ. టాలెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ఎగ్జిఫ్ మీడియా సీఈఓ ఆమె. వీరిద్దరూ పెట్టిన పోస్టులపై నెటిజన్లు స్పందిస్తున్నారు

# చట్టసభలంటే విలువ లేని బీఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి.. నిరసనలు చేయడమా?
- బిఆర్ఎస్‌పై మండిపడ్డ మంత్రి పొన్నం



**హైదరాబాద్, మార్చి 14:** చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్‌ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

మానేరు
# జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శనివారం 15 మార్చి 2025


## కొలిక్కిరాని బీజేపీ అధ్యక్ష పదవి

- బీసీ నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు
- జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు?

**న్యూఢిల్లీ, మార్చి 14:** తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నా యకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వా దం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉ ంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అ యితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉం టుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉ ంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తు న్నారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీం తో పార్టీ



రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్ప గించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతో పాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉ న్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసి రూపాయి తేలేదు

- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, మార్చి 14:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు



బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

- అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
- మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్

పెద్దపల్లి, మార్చి 14: ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్ లోని శ్రీ మల్లికార్జున




స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుడు న్యాయమే. రాష్ట్రరా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడించారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.

## జన్మతఃపౌరసత్వం రద్దు వ్యవహారం

- ఫెడరల్ కోర్టు తీర్పుపై సుప్రీంకు ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 14 :** జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉ న్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో



న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.

### 400 ఎకరాల భూమిని

## వేలం పాట వేస్తే ఖబడ్దార్

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య**



**హైదరాబాద్, మార్చి 14:** గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హొటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిది దుష్టపాలన

**ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా ● సబితా ఇంద్రారెడ్డి విమర్శలు**



**రంగారెడ్డి, మార్చి 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించ కుండా చేయడానికి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్ప కుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుం టుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజ లు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉ న్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## జగదీశ్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే

**దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా ● ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



కామారెడ్డి, మార్చి 14: బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.




# నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు!

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకారానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

# స్కూల్ ఆడపిల్లలే టార్గెట్!

- వరంగల్‌లో కిలేడీ అరాచకాలు
- మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- బాలిక మిస్సింగ్ కేసుతో వెలుగులోకి

**వరంగల్, మార్చి 14 :** వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి

## పోలీసుల చిత్రహింసలతోనే చనిపోయాడని బాధితుల ఆరోపణ

**నిజామాబాద్, మార్చి 14:** నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై



విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

## చర్చలు విఫలం కావడంతో సమ్మె యధాతథం

**న్యూఢిల్లీ, మార్చి 14 :** బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ ఆపోసియేషన్. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ంఏఃక్షఅ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.


# విచారణకు పోచంపల్లి హాజరు



**హైదరాబాద్, మార్చి 14 :** ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఉదయం హాజరయ్యారు. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. దర్యాప్తులో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 14:** తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉ



ష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

# ఘనంగా హెూలీ వేడుకలు




## పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుర చైర్మన్ కోమటిరెడ్డి



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలంలో శు క్రవారం ఘనంగా హెూలీ వేడుకలు జరిగాయి. ఎల్ఎం డీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే, సుడా చైర్మన్ కు రంగులు చల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డిజె సౌండ్స్ ల మధ్యన కేరింతలు, నృత్యాలు చేస్తూ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గ్రామాల్లో మహిళలు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు రంగులు చల్లుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్లో తిమ్మాపూర్ మండలం పాత్రికేయులు ఎస్సై తాండ్ర వివేక్ హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యా సంస్థలు, హాస్టళ్లలో విద్యార్థులు హెూలీ వేడుకలు జరుపుకున్నారు. మండలం లో హెూలీ వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

## జిల్లా కోర్టులో ఘనంగా హెూలీ వేడుకలు



కరీంనగర్ జనతా న్యూస్: కరీంనగర్ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ను బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు హెూలీ రంగులు ఒక రిపై ఒకరు చల్లుకుంటూ డీజే పాటలతో పలువురు న్యాయవాదులు డాన్సుతో ఉల్లాసంగా, ఉత్సాహంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి రఘువీర్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు డి మల్లయ్య, పెంచాల ప్రభాకర్రావు, కొరివి వేణు గోపాల్, బి రఘునందన్ రావు, సజన్ కుమార్,లింగంపెల్లి నాగరాజ్, హర్షవర్ధన్ రెడ్డి , గంజి స్వరాజ్ బాబు,ఆరెల్లి రాములు, కొత్త ప్రకాశ్ , ప్రదీప్ కుమార్ రాజ్,డి రాజశేఖర్రావు, కిరణకుమార్, గుజ్జా సతీష్, తిరుపతి రెడ్డి ల పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు...

### కరీంనగర్ జిల్లా ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ఎస్ఎస్ బాధ్యులు...




**కరీంనగర్ జనతా న్యూస్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంపర్క విభాగం కరీంనగర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ , ఆర్ డి ఓ , కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు ఇతర ప్రముఖులను ఆర్ఎస్ఎస్ బాధ్యులు డాక్టర్ రమణ చారి , నిరంజన చారి , ఎలగందు సత్యనారాయణ , పాక సత్యనారాయణ కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు మాట్లాడుతూ ఆధునిక కాలంలో సామాజిక సమైక్యత, సమిష్టి భావనకు ప్రత్యేకంగా నిలిచినట్లే హెూలీ పండుగకు పురాణ నేపథ్యం ఉందన్నారు. ముఖ్యంగా కాముని దహనం, ప్రహల్లాద చరిత్ర ఈ పండుగతో ముడిపడి ఉన్నాయన్నారు. హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందోత్సవాలు , ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మరింత పెంపొందాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.

## రంగులమయమైన హుజురాబాద్

### హుజురాబాద్ లో అంబరాన్ని తాకిన హెూలీ సంబరాలు



హుజురాబాద్, మార్చి 14 జనతా న్యూస్: హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం వాడవాడలా హెూలీ సంబరాలు జరిగాయి. అన్ని కాలనీలో వీధుల్లో హెూలీని జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని తమ సంతోషాన్ని పంచుకున్నారు. పిల్లలు పెద్దలు మహిళలు హెూలీ ఆడారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిద్ధార్థ నగర్ లో జరిగిన వేడుకల్లో.. కోడి పిల్లల వెంకట్ రెడ్డి, వీరభద్రరావు, సురేష్, గంజి జయ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు. పలువురు రాజకీయ ప్రముఖులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, పబ్బ తిరుపతి తదితరులు స్థానిక సీఐ తిరుమల్ గౌడ్ ను కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు జరిగాయి. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, కొలిపాక శ్రీనివాస్, చింత శ్రీనివాస్, వర్దినేని రవీందర్రావు, బి ఆర్ ఎస్ నేత గందే శ్రీనివాస్, మొలుగు పూర్ణచందర్, తాజా మాజీ కౌన్సిలర్లు పలు రాజకీయ పార్టీల నేతలు, వ్యాపారులు, వివిధ సంఘాల సభ్యులు హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.



## హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### - అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, జనతా న్యూస్: హెూలీ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వూటుకూరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తన అనుచరులతో కలిసి నరేందర్ రెడ్డి హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు . యువకులతోకలసి రంగులు చల్లుకుంటూ పాటలకు స్టెప్పులు వేశారు. ప్రతి ఒక్కరు హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జీవితం రంగుల మయమయ్యే దారిని ఎంచుకోవాలని అన్నారు.. రంగుల కాంతులతో నింపి, ఆనందం, సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధిని తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు.

## మండలంలో ఘనంగా హెూలీ వేడుకలు



జనత న్యూస్, చిగురుమామిడి: మండలంలో 17 గ్రామాలో శుక్రవారం హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో చిన్నారులు, పెద్దలు రంగుల్లో మునిగితేలారు . అలాగే చాలా గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు యువకులు హెూలి వేడుకల్లో పాల్గొని రంగులను పోసుకోవడం జరిగింది.సుందరగిరిలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డితో కాంగ్రెస్ నాయకులు కలిసి హెూలీ సంబరాలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకులు పోన్నం శ్రీనివాస్, కళాకారుల మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్ అధ్వర్యంలో యువలకులందరు స్థానిక ఎస్ఐ బండి రాజేష్ కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఇందుర్తిలో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఒకరికి ఒకరు రంగులు పూసుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గ్రామంలో డప్పు చప్పులతో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెూలీ వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామాల్లో గస్తీ నిర్వహించారు.

## ఆరెకటికలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

### ఆరెకటికల సంక్షేమ సంఘం రాష్ట్ర నేత రావుల్ కార్ వెంకటేష్



హుజురాబాద్ మార్చి 14 జనతా న్యూస్: స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆరెకటిక సామాజిక వర్గానికి చట్టసభలైన పార్లమెంటు అసెంబ్లీ, శాసన మండలిలలో ప్రాతినిధ్యం లభించలేదని ఆరెకటిక సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల్ కార్ వెంకటేష్ (ఆర్కె) ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైశ్య, బ్రాహ్మణ, పద్మశాలి, గౌడ, యాదవ, ముదిరాజ్, రజక, ఎస్సీ ఎస్టీ తదితర అన్ని సామాజిక వర్గాలకు చట్టసభల్లో ఇప్పటివరకు ప్రతినిత్యం లభించిందని, కానీ ఆరెకటిక సామాజిక వర్గానికి ఇప్పటివరకు ప్రతినిత్యం లభించకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. తద్వారా తమ సామాజిక వర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోలేకపోతున్నామని అన్నారు. ఇటీవల తమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో సభను నిర్వహించగా దీనికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు హాజరైనట్టు తెలిపారు. ఆరెకటిక సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఇప్పటికీ దుర్భర జీవితాన్ని గడుపుతున్నాయని, కులవృత్తులను నమ్ముకొని కష్టజీవులుగా జీవిస్తున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని, రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకురావలసిన బాధ్యత ప్రభుత్వాన్ని పైకి ఉందని అన్నారు. ఆరెకటిక సామాజిక వర్గానికి చెందిన వారిని ఎమ్మెల్సీలుగా నియమించే అవకాశం ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీలు కూడా వారిని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరికటికలను కసాయి మనుషులుగా ఇప్పటికీ చిన్నచూపు చూస్తున్నారని, ఆరెకటికల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. రాజకీయ పార్టీలు ఇప్పటికైనా ఆరెకటికలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆరెకటికల అభివృద్ధి సంక్షేమం కోసం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇక ముందు కూడా ఆరెకటికలను రాజకీయంగా చేసి వారి హక్కుల కోసం ఉద్యమిస్తామని రావుల్ కార్ వెంకటేష్ స్పష్టం చేశారు.


## కరీంనగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కేంద్రంలో ఘనంగా హెూలీ పండుగ వేడుకలు



కరీంనగర్ జనతా న్యూస్: కరీంనగర్ పట్టణంలోని గాంధీ రోడ్ లో గల వైశ్య భవన్ లో వైశ్య సేవా కేంద్ర మరియు ఆర్యవైశ్య జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో.. హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య, మరియు ఆర్యవైశ్య సంఘాల బాధ్యులు హాజరై ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగులు చల్లుకుంటూ, హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా డీజే చప్పులతో నృత్యాలను చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా. ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్ మాట్లాడుతూ... హిరణ్యకశిపుని చెల్లెలు అయినటువంటి హెూలిక ను భక్త ప్రహ్లాదుడు సంహరించిన రోజును పురస్కరించుకొని దశాబ్దాల కాలంగా హిందువులు హెూలీ పండుగను నిర్వహించుకుంటున్నారని... సహజ సిద్ధమైన రంగులు ఉపయోగించి ఈ వేడుకలు జరుపుకున్నామని.. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందాలతో.. పండుగ జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ వైశ్య సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి పెద్దివిద్యాసాగర్, కోశాధికారి ముత్యాల రమేష్ ఉపాధ్యక్షులు ఎలుగూరి రవి ఉపాధ్యక్షులు మరియు జిల్లా ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షులు ఎలగందుల మునీందర్, డైరెక్టర్లు పల్లెర్ల శ్రీనివాస్ రామిడి శ్రీధర్ కల్చరల్ అండ్ డివోషనల్ కోఆర్డినేటర్ నలుమాచు చంద్రశేఖర్, తొడుపునూరు హరి, మాడూరి మల్లేశం ,పోకల లక్ష్మీనారా యణ, నార్ల శ్రీనివాస్ (స్వస్తిక్), రావి కంటి కృష్ణ కిషోర్ బొల్లం శ్రీనివాస్ కైలాస నవీన్, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి మహిళలు పురుషులు యువజనులు యువతులు దాదాపు 350 మందికి పైగా పాల్గొని అనుభూతులను పంచుకున్నారు.కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు, జిడిగే సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆకుల మహర్, మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం, మరియు ఆర్యవైశ్య అభ్యుదయ సంఘాలు పాల్గొన్నారు.

# సీబీ'ఐ' చేతిలో రన్యారావు కేసు

## నేతలు, బ్యూరోక్రాట్ల గుండెల్లో గుబులు



**బెంగళూరు:** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడ నటి రన్యారావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. సీబీఐ దర్యాప్తు వేళ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు రాసేందుకు కేటాయించిన కాలమ్‌ను దర్యాప్తు సంస్థ బ్లాంక్‌గా ఉంచినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రన్యారావు కేసులో రాజకీయ నేతలు, అధికారుల పాత్ర ఉండొచ్చని కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ కేసు నుంచి బయటపడేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులను ఆమె సంప్రదించినట్లు కథనాలు వెలువడ్డాయి. అలాగే ఆమె బంగారం తరలించే సమయంలో విమానాశ్రయంలో వీఐపీ ప్రొటోకాల్‌ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భద్రతా తనిఖీలను తప్పించుకునేందుకు ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రరావు పేరును ఉపయోగించుకున్నారనేది ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో సూత్రధారుల పాత్ర గుర్తించే దిశగా సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. అప్పటివరకు నిందితుల కాలమ్‌లో అనుమానితులుగా అన్‌నోన్ పబ్లిక్ సర్వెంట్లు, ప్రైవేటు పర్సన్స్ పదాలను పేర్కొంది. దాంతో ఈ కేసులో అనుమానితులుగా భావించిన ఎవరికైనా సీబీఐ సమన్లు ఇవ్వచ్చని తెలుస్తోంది. ఈ ముమ్మర దర్యాప్తు నేతలు, బ్యూరోక్రాట్ల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. కొందరు వ్యక్తులు సిండికేట్‌లా ఏర్పడి ఈ దందాను నడిపిస్తున్నట్లు గుర్తించిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ తదుపరి దర్యాప్తు నిమిత్తం సీబీఐకి ఫిర్యాదు చేసింది. బంగారం అక్రమ రవాణా వ్యవహారానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బెంగళూరు సహా అనేక చోట్ల దాడులు చేపట్టింది. రాజధానిలోనే ఎనిమిది చోట్ల సోదాలు చేసినట్లు సమాచారం. ఈ రాకెట్‌లో భారీ కుట్ర దాగి ఉన్నట్లు అనుమానిస్తున్న ఈడీ ఆ దిశగా దర్యాప్తు చేస్తోంది. ఇదిలా ఉంటే.. రన్యా పెళ్లికి సీఎం కూడా హాజరైన విషయాన్ని మీడియా ప్రశ్నించగా.. ఆయన వేల వివాహాలకు హాజరయ్యారంటూ కర్ణాటక హోంమంత్రి ఆగ్రహంగా సమాధానమివ్వడం గమనార్హం.

# అమ్మాయి వలపు వలలో పడి..

# మిలిటరీ రహస్యాలు పాక్‌కు లీక్



**ఫిరోజాబాద్:** పాకిస్థాన్ ఐఎస్ఐకు గూఢచర్యం చేస్తూ.. భారత రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని శత్రువులకు చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై ఉత్తరప్రదేశ్‌లో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఓ అమ్మాయి వలపు వలలో చిక్కిన అతడు.. భారత సైన్యం ఆయుధాలకు సంబంధించిన సున్నితమైన సమాచారంతో పాటు గగన్‌యాన్ ప్రాజెక్టు వివరా లను అందించినట్లు విచారణలో తేలిం ది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రవీంద్ర కుమార్ ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గతేడాది అతడికి నేహా శర్మ అనే మహిళ ఫేస్‌బుక్‌లో పరిచయమైంది. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కోసం పనిచేస్తున్న ఆమె.. ఆ విషయాన్ని దాచిపెట్టి రవీంద్రతో స్నేహం చేసింది. డబ్బుల ఆశ జూపి వలపు వల విసిరింది. అనంతరం అతడి నుంచి మిలిటరీ రహస్యాలను సంపాదించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. చంద్రన్ స్టోర్‌కీపర్ పేరుతో ఆమె నంబరును సేవ్ చేసుకున్న రవీంద్ర.. వాట్సప్‌లో ఆమెకు అనేక కీలక పత్రాలు పంపించినట్లు పోలీసులు గుర్తించారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, 51 గోరా రైఫిల్స్ రెజిమెంట్ అధికారులు నిర్వహించిన లాజిస్టిక్స్ డ్రోన్ పరీక్షలు, రోజువారీ ఉత్పత్తి వివరాలు, స్క్రీనింగ్ కమిటీ పంపిన రహస్య లేఖలను సంపాదించి వాటిని ఆ మహిళకు పంపించినట్లు తెలిసింది. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అంతేకాదు.. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఐఎస్ఐ సభ్యులతోనూ అతడు నేరుగా టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. భారత రక్షణ రంగ ప్రాజెక్టులకు సంబంధించిన నిఘా సమాచారాన్ని వారికి పంపించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడితో పాటు అతడి స్నేహితుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారి వాట్సప్ చాట్‌లను పరిశీలిస్తున్నారు.

# ఉగ్రవాదానికి మూలం ఎక్కడో ప్రపంచానికి తెలుసు..

## పాక్‌పై భారత్ మండిపాటు



భారత్ పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తోందని పాకిస్థాన్ న్యూదిల్లీపై మరోసారి నోరు పారేసుకుంది. ఈ విషయంపై భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ.. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో ప్రపంచం మొత్తానికి తెలుసని విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు. వారు ఇతరుల వైపు వేళ్లు చూపించే బదులు తమ అంతర్గత సమస్యలపై దృష్టిసారిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్‌ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. గతంలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఏ అఘాయిత్యానికి పాల్పడినా భారత్ వైపు చూపించేవారని, ఇప్పుడు పాక్ విదేశీ విధానంలో ఏమైనా మార్పు ఉంటుందా అని మీడియా నుంచి ఎదురైన ప్రశ్నకు షఫ్‌ఖత్ అలీఖాన్ ఈవిధంగా స్పందించారు. పాక్ విదేశీ విధానంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టంచేశారు. "భారత మీడియా ఒకవిధంగా బీఎల్‌ఏను కీర్తిస్తోంది. ఇది అధికారికంగా కాకపోయినా ఒక విధంగా ఆ దేశ విధానాన్ని ప్రతిబింబిస్తోంది" అని పేర్కొన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది.

### ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలి: అఫ్గానిస్థాన్

రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.


# అణ్వాయుధాలు కోరిన పోలాండ్..

## నిరాకరించిన ట్రంప్



రష్యా దూకుడుకు కళ్లెం వేసేలా అమెరికా అణ్వాయుధాలను తమ దేశంలో మోహరించాలన్న పోలాండ్ అభ్యర్థనను అమెరికా తిరస్కరించింది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈవిషయాన్ని వెల్లడించారు. పోలాండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ దూడా ఇటీవల మాట్లాడుతూ.. అమెరికా పశ్చిమ ఐరోపాలో భద్రపర్చిన అణ్వాయుధాలను పోలాండ్‌లో మోహరించవచ్చు అని పేర్కొన్నారు. గతంలో దూడా ఇలాంటి ప్రతిపాదనను జోబైడెన్ వద్ద చేయగా.. ఆయన అందుకు నిరాకరించారు. తాజాగా ఈ అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పందించారు. తాను ఈ అంశంపై అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించినట్లు పేర్కొన్నారు. ఒకవేళ ఐరోపా తూర్పు సరిహద్దులకు అణ్వాయుధాలను విస్తరించాలన్న అభ్యర్థనకు ఆయన మద్దతు ఇస్తే.. తాను షాక్ అవుతానని పేర్కొన్నారు. గత జోబైడెన్ ప్రభుత్వం నిద్రలో నడుస్తూ మనల్ని ఓ అణు సంక్షోభంలోకి తీసుకెళ్లిందని మండిపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలంటే ప్రశాంతంగా ఉండే నాయకులు కావాలని తెలిపారు. బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇచ్చి.. మాస్కో-కీవ్ రక్తసిక్తం అయ్యేలా చేసిందన్నారు. ఇక ట్రంప్ మాత్రం తన మొత్తం కార్యవర్గాన్ని ఈ సంక్షోభంలో మోహరించి.. ఉక్రెయిన్‌కు ఏం కావాలి.. రష్యా డిమాండ్లు ఏమిటీ అనేది అన్వేషిస్తున్నారన్నారు. అసలు ట్రంప్ ఉంటే ఈ యుద్ధమే వచ్చేది కాదని వాన్స్ వెల్లడించారు. తన సరిహద్దుల్లోకి నాటో కూటమి చొచ్చుకురావడంపై ఇప్పటికే రష్యా గుర్రుగా ఉంది. దీనికితోడు రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య నెల రోజుల కాల్పుల విరమణ దిశగా చర్చలు జరుగుతున్న వేళ.. పోలాండ్ అణ్వాయుధాలు మోహరించాలని కోరింది.

# రష్యా చమురు కొనుగోలు నిలిపివేసిన చైనా



తన మిత్రదేశం రష్యా చమురుకు చైనా దూరం జరుగుతోంది. ఈ నెలలో రెండు సంస్థలు పూర్తిగా ఆయిల్ కొనుగోలు నిలిపివేయగా, మరో రెండు సంస్థలు ఆ పరిమాణాన్ని తగ్గించుకున్నాయి. ఈ ఏడాది జనవరిలో రష్యా చమురు ఉత్పత్తిదార్లు, ట్యాంకర్లపై అమెరికా కఠిన ఆంక్షలు విధించిన నేపథ్యంలో కొనుగోళ్లు తగ్గుముఖం పట్టాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలయ్యాక, పుతిన్ ప్రభుత్వానికి చైనా, భారత్ అతిపెద్ద చమురు కొనుగోలుదారులుగా మారిన సంగతి తెలిసిందే. అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా తగ్గుతుందన్న ఆందోళనల మధ్య భారత్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించింది. దీంతో గత నెలలో లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి భారత్‌కు ముడిచమురు దిగుమతులు పెరిగాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రష్యా నుంచి మన చమురు కొనుగోళ్లు జనవరితో పోలిస్తే ఫిబ్రవరిలో 3% తగ్గి రోజుకు 1.54 మిలియన్ బ్యారెళ్ల (బీపీడీ)కు పరిమితమయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. మన మొత్తం చమురు దిగుమతుల్లో లాటిన్ అమెరికా వాటా 9 శాతానికి చేరింది. 2021 డిసెంబరు తర్వాత ఇదే అత్యధికం. రష్యా వాటా కాస్త తగ్గి 30.5 శాతానికి చేరింది. ప్రస్తుతం ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు కోసం శాంతి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాల్పుల విరమణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ చర్చల ఫలితంగా ఆంక్షలు సడలించడం, తొలగించడం కానీ జరిగితే మళ్లీ కొనుగోళ్లు పెరగొచ్చని అంచనా వేస్తున్నారు.

### ఇరాన్, రష్యా దౌత్యవేత్తలకు చైనా ఆతిథ్యం..

టెహ్రాన్ (ఇరాన్ రాజధాని) న్యూక్లియర్ కార్యక్రమంపై చర్చలు తిరిగి ప్రారంభం కావాలని చైనా ఆకాంక్షిస్తోంది. ఈక్రమంలో చర్చల నిమిత్తం రష్యా, ఇరాన్ దౌత్యవేత్తలకు చైనా ఆతిథ్యం ఇచ్చింది. అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే, తాము అగ్రరాజ్యంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేమని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. "అమెరికా ఆదేశాలు ఇవ్వడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. ట్రంప్‌తో చర్చలు చేపట్టే ఉద్దేశం నాకు లేదు. ఆయనకు ఇష్టమొచ్చింది చేసుకోవచ్చు" అని పెజెష్కియాన్ పేర్కొన్నారు. ఇరాన్ అత్యంత శుద్ధి చేసిన యురేనియం నిల్వల్ని పెంచుకుంటోందని ఐరాసకు చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ వెల్లడించింది. 90శాతానికి పైగా శుద్ధి చేసిన యురేనియాన్ని మాత్రమే అణు బాంబుల తయారీలో వాడతారు. ఈ పరిణామాలతో ఒప్పందం కుదరాల్సిన అత్యావశ్యక పరిస్థితి నెలకొంది.

# 27 గంటలు మోకాళ్లపైనే..

## రైలు హైజాక్ ఘటన బందీలు



పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటనలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ అదుపులో ఉన్న పలువురిని సైనిక బలగాలు సురక్షితంగా విడిపించాయి. మిలిటెంట్ల చెరలో తాము అనుభవించిన కష్టాలను వారు గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాదులు రైలు ఇంజిన్ కింద పేలుడు పదార్థాలు అమర్చి పేల్చడం వల్ల బోగీలు పట్టాలు తప్పాయని రైలు డ్రైవర్ అమ్జాద్ పేర్కొన్నాడు. రైలు ఆగిన వెంటనే ఉగ్రవాదులు కిటికీలను పగలగొట్టి ఆయుధాలతో బోగీలలోకి చొరబడ్డారని తెలిపాడు. అసలు ఏం జరుగుతుందో అర్థం కాలేదని అన్నాడు. తమను కాపాడడానికి ప్రయత్నించిన సైనికులను దారుణంగా హత్య చేశారని.. పారిపోవడానికి ప్రయత్నించినవారిని కాల్చి చంపడంతో భయంతో తాము అక్కడే ఉండిపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. మహిళలు, చిన్న పిల్లలపై కూడా మిలిటెంట్లు దాడి చేశారన్నారు. మహబూబ్ అహ్మద్ అనే వ్యక్తి మాట్లాడుతూ.. వేర్పాటువాదులు తమను బందీలుగా చేసుకున్నారని తెలియడంతో ఇక తాము జీవితంపై ఆశలు వదులుకున్నామన్నాడు. రైలులో మృతదేహాలను చూసి భయంతో వణికిపోయినట్లు తెలిపాడు. బందీలుగా చేసుకున్న తమను మారుమూల పర్వత ప్రాంతాలలో గంటల తరబడి నడిపించుకుంటూ తీసుకువెళ్లి.. వివిధ ప్రదేశాలలో బంధిం చారని తెలిపాడు. 27 గంటల పాటు తమను మోకాళ్లపైనే కదలకు ండా కూర్చోబెట్టారని గుర్తు చేసుకున్నాడు. అప్పుడ ప్పుడు తాగడానికి నీరు తప్ప ఎటువంటి ఆహారం ఇవ్వలేదని.. పిల్లలు ఆకలితో గుక్కపట్టి ఏడుస్తున్నా కనికరం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పాక్ భద్రతా దళాలు తమను విడిపించడానికి తీవ్రంగా శ్రమించాయని..అందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నాడు. పాకిస్థాన్‌లో 500 మంది ప్రయాణికులతో వెళుతున్న రైలు హైజాక్‌కు గురైన ఘటనలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ కొనసాగుతోంది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ అదుపులో ఉన్న బందీల్లో 80 మందిని సైనిక బలగాలు సురక్షితంగా విడిపించాయి. వీరిలో 43 మంది పు రుషులు, 26 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నారు. మిలిటెంట్ల అదుపులో ఇంకా వంద మందికి పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన కాల్పుల్లో 33 మంది మిలిటెంట్లు చనిపోయినట్లు పాక్ ప్రభుత్వ అధికారులు తెలిపారు.

# ఐరోపా సమాఖ్య పార్లమెంట్‌లో

# చైనా సంస్థ లంచాల కలకలం





ఐరోపా సమాఖ్య పార్లమెంట్‌లో లంచాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తమకు అనుకూలంగా సభ్యులు నిర్ణయాలు తీసుకునేందుకు చైనాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ సంస్థ హువావే సొమ్ములు చెల్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో బెల్జియం ప్రాసిక్యూటర్లు దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న పలువురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరు పలు పత్రాలను ఫోర్జరీ చేసి వాడినట్లు కూడా అనుమానిస్తున్నారు. నిధులు స్వీకరించడం, ప్రయాణ, ఆహార ఖర్చులు భరించడం, ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ఇన్విటేషన్లు వంటివి తీసుకొన్నట్లు ఆరోపణలు నమోదయ్యాయి. మనీ లాండరింగ్ కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ మొత్తం వ్యవహారంలో హువావే లబ్ధి పొందినట్లు ప్రాసిక్యూటర్లు చెబుతున్నారు. 2021 నుంచి ఈ తతంగం కొనసాగుతోందని భావిస్తున్నారు. దాదాపు 100 మంది పోలీసులు బెల్జియం, పోర్చుగల్‌లో దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలను మాత్రం వెల్లడించలేదు. వీరిలో ఐరోపా సమాఖ్య పార్లమెంట్ సభ్యులు మాత్రం లేరని వెల్లడించారు. కానీ, దాదాపు డజను మంది పార్లమెంట్ సభ్యులు దర్యాప్తు బృందం గురిలో ఉన్నారని బెల్జియం పత్రికలు కథనాలు వెలువరించాయి. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బెర్గ్‌లోని ఈయూ పార్లమెంట్ ప్రధాన కార్యాలయంలో ఇద్దరు అసిస్టెంట్ల ఆఫీస్‌లను సీజ్ చేశారు.



# ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..

# హిమాచల్‌లో బస్సు ప్రయాణం

హిమాచల్ ప్రదేశ్ అనగానే ప్రకృతి అందాలు, అందమైన కొండలు, లోయలు గుర్తుకువస్తాయి. అయితే ఆ కొండలు మెలికలు తిరుగుతూ, లోయలకు దగ్గరగా ఉండడం వల్ల ఆయా ప్రాంతాల్లో ప్రయాణం భయంకరంగా ఉంటుంది. ఈ దారిలో వాహనాలు నడిపించడం సాహసమనే చెప్పాలి. అయితే హిమాచల్‌ప్రదేశ్ ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణించిన వీడియోను ఓ కంటెంట్ క్రియేటర్ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించామంటూ రాసుకొచ్చారు. హిమాచల్‌కు వెళ్లినవారు ఎప్పుడైనా అక్కడి ప్రజా రవాణా సదుపాయాలను వినియో గించుకున్నారా అంటూ ప్రశ్నించారు. ఆ వీడియోలో వారి ప్రయాణం వంపులు తిరిగిన కొండ అంచుల్లో భయంభయంగా సాగిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఈ వీడియోను చూసిన నెటిజన్లు అక్కడి డ్రైవర్ల ధైర్యాన్ని కొనియాడుతున్నారు. అంత క్లిష్ట పరిస్థితుల్లోనూ బస్సులను జాగ్రత్తగా నడుపుతూ.. ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న వారి పనితీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. నెటిజన్ స్పందిస్తూ.. ఇది చంబా అనే ప్రాంతం నుంచి పంగి అనే మరో ప్రాంతానికి వెళ్లే రహదారి అని పేర్కొన్నారు. "హిమాచల్‌లోని ప్రజలు కొండల అంచున కాదు.. తమ జీవితాల అంచున ప్రయాణం చేస్తారు" అని మరో నెటిజన్ తన అభిప్రాయం వ్యక్తంచేశారు.



## అమెరికా బహిష్కరణ.. భారీ ప్లాన్‌కు బడ్జెట్ కొరత?


అమెరికా నుంచి వేలాది మంది అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ బహిష్కరణ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. అయితే, దీనిని నిర్వహిస్తోన్న అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు కొత్త సమస్య వచ్చిపడిందట. ఇప్పటికే రెండు బిలియన్ డాలర్ల లోటు బడ్జెట్ ఎదుర్కొంటోన్న ఈ ఏజెన్సీకి.. ఈ మిషన్ ఓ సవాలుగా మారిందని తెలిసింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపించే కార్యక్రమాన్ని ఐసీఈ నిర్వహిస్తోంది. ఇందుకోసం భారీగా ఖర్చు పెడుతోంది. అదనపు సిబ్బంది నియామకం, నిర్బంధ కేంద్రాల సామర్థ్యం పెంపు, అక్రమ వలసదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి వస్తోంది. ఇందుకోసం ఐసీఈకి 500 మిలియన్ డాలర్లు ఇచ్చే బిల్లును కాంగ్రెస్ ఆమోదించింది. ప్రస్తుతం దీనిపై సెనెట్‌లో చర్చ జరుగుతోంది. అయితే, ట్రంప్ అంచనాలకు అనుగుణంగా ఆపరేషన్ కొనసాగించేందుకు ఈ నిధులు ఏమాత్రం సరిపోవని ఐసీఈ చెబుతున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది. ట్రంప్ ప్లాన్ ప్రకారం.. బహిష్కరణ ఆపరేషన్ చేపట్టేందుకు భారీ ఖర్చు అవుతున్నట్లు అంచనా. భారీ సంఖ్యలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిని నియమించుకోవడం, ఐసీఈ నిర్బంధ కేంద్రాల సామర్థ్యాన్ని లక్ష పడకలకు పెంచడం, డిపోర్టేషన్‌కు విమానాలను విస్తృతంగా వినియోగించడం, ఇందుకోసం అధిక సామర్థ్యం కలిగిన విమానాలు కూడా అవసరమవుతాయని ఐసీఈ భావిస్తోంది. అయితే, తాజాగా కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో సరిపోవని సమాచారం. కాంగ్రెస్ నుంచి అదనపు నిధులు రాకుంటే ఇతర విభాగాల నుంచి నిధులను మళ్లించే అవకాశం ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## క్రెమ్లిన్ సమీపంలో.. భవనాన్ని తాకిన ఉక్రెయిన్ డ్రోన్



**మాస్కో:** ఒకవైపు శాంతి ప్రయత్నాలు జరుగుతుంటే.. వారం వ్యవధిలో రష్యాపై ఉక్రెయిన్ రెండోసారి డ్రోన్లతో దాడికి పాల్పడింది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ సమీపంలో ఉన్న భవనాన్ని ఒక డ్రోన్ ఢీకొట్టింది. రష్యా అధికారులతో చర్చల కోసం అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్.. మాస్కోకు రహస్యంగా వెళ్లినట్లు వార్తలు వచ్చిన తరుణంలో ఈ దాడి చోటుచేసుకుంది. కాగా, ఆ డ్రోన్లను తమ వైమానిక దళం అడ్డుకుందని మాస్కో మేయర్ వెల్లడించారు. మూడేళ్లుగా కొనసాగుతున్న యుద్ధంలో ఇటీవల రష్యాపై ఉక్రెయిన్.. అతి పెద్ద దాడి చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం రాత్రి వందల డ్రోన్లతో విరుచుకుపడింది. 10 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ చేసిన ఈ దాడులను రష్యా విజయవంతంగా అడ్డుకుంది. క్షిపణి రక్షణ వ్యవస్థలతో 337 డ్రోన్లను కూల్చేసింది. ఈ దాడుల కారణంగా ఒకరు మృతి చెందగా 9 మంది గాయపడ్డారు. పలు భవనాలు, కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాజధాని మాస్కో లక్ష్యంగానే 70 డ్రోన్లతో ఉక్రెయిన్ దాడులు చేసిందని, వాటిని కూల్చేశామని మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో విమానాశ్రయాల్లో కొద్ది సేపు విమానాలను నియంత్రించాల్సి వచ్చింది. మాస్కో రీజియన్‌లోని డొమోడెడోవో రైల్వే స్టేషన్‌లో రైళ్లను కొద్దిసేపు నిలిపేశారు.

## పోక్సో కేసులో యడియూరప్పకు స్వల్ప ఊరట



మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఓ బాలికను లైంగికంగా వేధించిన కేసులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్పకు న్యాయస్థానం స్వల్ప ఊరట కల్పించింది. మార్చి 15న పోక్సో కేసు విచారణకు హాజరుకావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఇటీవల ఆయనను ఆదేశించింది. తాజాగా కర్ణాటక హైకోర్టు ఆ కేసుకు సంబంధించిన సమన్లను నిలిపివేసింది. 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడినట్లు గతంలో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఓ మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి గత ఏడాది ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను భాజపా నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. అయితే ఈ ఆరోపణలను యడియూరప్ప కార్యాలయం ఖండించింది. ఫిర్యాదుదారు గతంలోనూ పలువురిపై ఇలాంటి ఆరోపణలు చేశారని పేర్కొంది.

# సన్ రైజర్స్ హైదరాబాద్ సత్తా చాటేనా

గత సంవత్సరం ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శనతో తన సత్తా చాటింది. క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే ఆటతీరుతో ఫైనల్స్‌కు చేరుకుంది. కానీ తుదిపోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలైంది. కప్పు ముంగిట బోల్తాపడి రన్నరప్‌గా నిలిచింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ 2025 ప్రారంభం కానుంది. 23న రాజస్థాన్ రాయల్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తన మొదటి మ్యాచ్‌ను ఆడనుంది. ఈ సీజన్‌లో ఎలాగైనా కప్‌ను కైవసం చేసుకోవా లని ఇటు సన్‌రైజర్స్ జట్టు, అటు అభిమానులు కోరుకుం టున్నారు. అలాగే గత సీజన్ ఫైనల్‌లో తమను ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్‌తో సన్ రైజర్స్.. ఈ ఐపీఎల్‌లో రెండు మ్యాచులు ఆడనుంది. వీటిలో గెలిచి బదులు తీర్చుకోవాలని సన్ రైజర్స్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం ప్యాట్ కమిన్స్, ట్రావిస్‌హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మను ఈ సారి వేలంలో రిటైన్ చేసుకుంది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్ జట్టు సారథిగా కొనసాగుతున్నాడు. 2018 తర్వాత నిరుడు ఐపీఎల్ ఫైనల్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ దూసుకొచ్చిందంటే దానికి ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీనే కారణం. ఇక బౌలింగ్ స్కిల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. హెన్రిచ్ క్లాసె న్ స్పిన్నర్లపై పూర్తి ఆధిపత్యం చలాయిస్తాడు. జట్టు కీపింగ్ బాధ్యతలూ చూస్తాడు. ట్రావిస్ హెడ్ గత సీజన్‌లో మెరుపు



ఇన్నింగ్స్‌లతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చక్కటి విజయాలు అందించాడు. తెలుగోడైన నితీష్ కుమార్ రెడ్డి కూడా అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి అభిషేక్ శర్మ గత సీజన్‌లో పలు అద్భుత ఓపెనింగ్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సన్ రైజర్స్ విజయాల్లో ఈ జోడీ కీలక పాత్ర పోషించింది. ఈ ఏడు జట్టులోకి ఇషాన్ కిషన్ కూడా వచ్చి చేరడంతో బ్యాటింగ్ మరింత బలంగా తయారైంది.

### బౌలింగ్‌లోనూ భేష్!

బ్యాటింగ్‌లోనే కాదు.. ఇటు బౌలింగ్‌లోనూ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈ సారి బలంగా కనిపిస్తోంది. స్టార్ ప్లేయర్ మహమ్మద్ షమీ చేరికతో సన్‌రైజర్స్ టీం ఇతర జట్లను హడలెత్తించనుంది. మరో బౌలింగ్ తురుపుముక్క హర్షల్ పటేల్ కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టుకు అదనపు బలం. 2025 మెగావేలంలో దక్కించుకున్న ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. అయితే కార్స్ స్థానంలో దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్ జట్టులోకి వచ్చాడు. ఆడమ్ జంపా, రాహుల్ చాహర్ రూపంలో స్పిన్ పరంగానూ సన్‌రైజర్స్ హైదరాబాద్ బలంగానే కనిపిస్తోంది. బ్యాకప్ ప్లేయర్ల విషయంలో కాస్త లోటుపాట్లు ఉన్నప్పటికీ... ఓవరాల్‌గా జట్టు సమతూకం మాత్రం బాగుంది. అన్నీ కలిసివస్తే... గత సీజన్‌లాగానే ఈ సారి కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శనలు నమోదు చేయగలదు. నిరుడు విజయం ముంగిట బోల్తా పడిన ఎస్ఆర్‌హెచ్ ఈ సారి తప్పక ఐపీఎల్ విజేతగా నిలవాలని





# టెస్టులపైనా భారత్ దృష్టి సారించాలి : సిద్ధూ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచిన టీమ్‌ఇండియా ఆటగాళ్లకు అంతర్జాతీయ క్రికెట్ పరంగా భారీ విరామమే దొరికింది. జూన్‌లో ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌ను భారత్ ఆడనుంది. ఆలోగా మెగా లీగ్ ఐపీఎల్‌తో ప్లేయర్లు బిజీగా గడపనున్నారు. ఈక్రమంలో భారత జట్టుకు మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సిద్ధూ కీలక సూచనలు చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో గత రెండు సిరీసుల్లోనూ టీమ్‌ఇండియా ఇబ్బంది పడింది. టెస్టు ఛాంపియన్‌షిప్ మూడో సీజన్ ఫైనల్‌కూ చేరుకోలేకపోయింది. దానిని దృష్టిలో ఉంచుకొని సిద్ధూ స్పందించాడు. ఇంగ్లాండ్‌తో కఠిన సవాల్ తప్పదని హెచ్చరించాడు. "భారత్‌ను కలవరపెట్టే కీలక అంశం గురించి చర్చిద్దాం. మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ ప్రారంభం కానుంది. ఎవరూ ఐపీఎల్‌లో ఆడకుండా ఉండరు. కానీ, ఈ మెగా లీగ్ ముగిసిన వెంటనే ఇంగ్లాండ్‌తో భారత్ టెస్టు సిరీస్ ఆడాల్సిఉంది. ఇదెలా ఉంటుందంటే ఉత్తర ధ్రువం నుంచి దక్షిణ ధ్రువానికి మారిపోయినట్లు పరిస్థితులు ఉంటాయి. మరీ ముఖ్యంగా గతంలో ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆగస్టు 4 నుంచి మొదలైంది. ఈసారి మాత్రం జూన్ నుంచే ప్రారంభమై ఆగస్టు 2 నాటికే ముగియనుంది. అంటే దాదాపు నెలన్నర రోజుల ముందే ప్రారంభం కానుంది. ఆ సమయంలో పిచ్ పచ్చికతోనే ఉండనుంది. బంతి గమనం మరీ అధికంగా ఉండే అవకాశం లేకపోలేదు" అని సిద్ధూ తెలిపాడు.

"స్వదేశంలో ఇంగ్లాండ్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. అసలే ఇప్పుడు వారంతా గాయపడిన పులులు. గత కొద్దికాలంగా ఓటమిపాలై ఉన్నారు. భారత్‌పై విజయం సాధించేందుకు చివరి వరకూ పోరాడతారు. కానీ, టీమ్‌ఇండియాకు ప్రధాన సమస్య మిడిలార్డర్‌లో ఆడే సరైన ఆల్‌రౌండర్లు. రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ ఉన్నారనుకున్నా.. వీరిలో జడేజా మాత్రమే కాస్త నయం. అదీనూ అతడు నాలుగైదు వికెట్లు తీయలేడుగా? ఇక పేస్‌లో జస్‌ప్రీత్ బుమ్రాపై ఎక్కువగానే ఆధారపడాల్సిన పరిస్థితి. షమీ, అర్ష్‌దీప్ కూడా ఉన్నారు. తప్పకుండా మిస్టరీ స్పిన్నర్‌ను ఇంగ్లాండ్‌కు తీసుకెళ్లాలి. ఆ జట్టు బలహీనత కూడా అదే. వరుణ్ చక్రవర్తిని సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడించలేదు. అతడికి బదులు కుల్‌దీప్ యాదవ్‌ను బరిలోకి దింపొచ్చు. ఈ నలుగురిలో ఎవరూ కూడా బ్యాటింగ్ చేయలేరు. అదే టీమ్‌ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌ను బలంగా మార్చలేకపోవడానికి కారణం. తప్పకుండా ఇంగ్లాండ్‌తో సిరీస్‌కు ముందు ఈ ప్రశ్నలన్నీ భారత్‌కు ఎదురవుతాయి" అని సిద్ధూ వెల్లడించాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా అక్షర్ పటేల్



ఐపీఎల్ 18వ సీజన్ మరో ఎనిమిది రోజుల్లో ప్రారంభం కానుంది. ఢిల్లీ క్యాపిటల్స్ తమ కెప్టెన్‌ను ప్రకటించింది. యువ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు అవకాశం కల్పించింది. సీనియర్ ప్లేయర్ కేఎల్ రాహుల్ జట్టులో ఉన్నప్పటికీ.. అతడు సారథ్యం తీసుకొనేందుకు మొగ్గు చూపలేదు. దీంతో అక్షర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఢిల్లీ ఫ్రాంచైజీ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేసింది. గత సీజన్‌లో జట్టును నడిపించిన రిషభ్ పంత్‌ను ఈసారి వదులుకున్న సంగతి తెలిసిందే. అతడిని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రూ. 27 కోట్లకు తీసుకుని కెప్టెన్సీ అప్పగించింది. ప్రస్తుత భారత క్రికెట్‌లో రవీంద్ర జడేజా స్పిన్ ఆల్‌రౌండర్. ఇప్పటికే టీ20లకు వీడ్కోలు పలికేశాడు. అతడి స్థానంలో టీమ్‌ఇండియాకు కీలకంగా మారే ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్. కేవలం బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్‌లోనూ విలువైన పరుగులు చేయగలడు. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో అక్షర్ ఆటను చూశాం. ఐదో స్థానంలో వచ్చి కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పటి వరకు భారత్ తరఫున 14 టెస్టులు, 68 వన్డేలు, 71 టీ20లు ఆడిన అక్షర్.. 150 ఐపీఎల్ మ్యాచుల్లో పాల్గొన్నాడు. ఐపీఎల్‌లో 1,653 పరుగులు, 123 వికెట్లు పడగొట్టాడు.

# నా జట్టుకు రోహితే కెప్టెన్ : పాక్ మాజీ క్రికెటర్

ఎనిమిదేళ్ల తర్వాత జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ లో టీమ్‌ఇండియా విజేతగా నిలిచింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఫైనల్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. అయితే, ఐసీసీతోపాటు ఇతర మాజీలు ప్రకటించిన జట్టులో అతడికి చోటు ఇవ్వలేదు. కానీ, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ మాత్రం తన జట్టుకు సారథిగా రోహిత్‌నే ఎంపిక చేస్తానని వెల్లడించాడు. ఆమేరకు బసిత్ ప్రకటించిన టీమ్‌లో భారత్ నుంచి ఏకంగా ఆరుగురికి అవకాశం ఇవ్వడం గమనార్హం. "నేను కూడా 11 మందితో కూడిన జట్టును ఎంపిక చేశా. దుబాయ్ వేదికగా మ్యాచ్‌లను చూశాం. గడాఫీ స్టేడియంలోనూ మంచి ప్రదర్శనలు ఇచ్చారు. నేను ఏ ఆటగాడు బాగా ఆడాడని భావించానో వారితోనే తుది జట్టును ప్రకటిస్తున్నా. ఐసీసీ జట్టును సరిపోల్చ డం లేదు. నా టీమ్ కెప్టెన్‌గా రోహిత్ ఉంటాడు. టోర్నీ ఆసాంతం సారథిగా అద్భుతం గా రాణించాడు. ఫైనల్‌లో అర్ధశతకం సాధించాడు. మ్యాచ్ గతినే మార్చేశాడు. రోహిత్‌కు జోడీ ఓపెనర్‌గా రచిన్ రవీంద్రను ఎంపిక చేశా. అతడు రెండు సెంచరీలు చేశాడు. ఇక వన్‌డౌన్‌లో విరాట్ కోహ్లీనే ఆడాలి. మ్యాచ్ పరిస్థితిని అంచనా వేసి రాణించడం అతడికి అలవాటు. శ్రేయస్ అయ్యర్‌ను నాలుగో స్థానంలో ఆడిస్తా. భారత విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. సెమీస్, ఫైనల్‌లో విలువైన పరుగులు రాబట్టాడు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్, ఆరో స్థానంలో గ్లెన్ ఫిలిప్స్ ఆడతారు. అతడు అద్భుతమైన బౌలరే కాకుండా.. ప్రమాదకరమైన ఫీల్డర్ కూడా.





అజ్మతుల్లా ఒమర్జాయ్‌ను ఏడో స్థానంలో ఆడిస్తా. ఆల్‌రౌండర్ పాత్రకు సరిగ్గా సరిపోతాడు" అని వెల్లడించాడు. "బౌలింగ్ విభాగంలో మంచి పోటీనే ఉంది. ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతా. భారత్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని తీసుకుంటా. ఇక రెండో స్పిన్నర్‌గా మిచెల్ శాంట్నర్, అక్షర్ పటేల్ రేసులో నిలిచారు. నేను మాత్రం శాంట్నర్ వైపు మొగ్గు చూపించా. టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ షమీ, మ్యాట్ హెన్రీని ఫాస్ట్ బౌలర్లుగా తీసుకున్నా" అని బసిత్ అలీ వ్యాఖ్యానించాడు.




# కనీస వేతనం ఇవ్వరు, రేటింగ్ కావాలా?

## జొమాటోపై కునాల్ కమ్రా ఫైర్

ఓలా ఎలక్ట్రిక్ సేవలపై పోస్టు చేసి నెట్టింట వైరల్‌గా మారిన స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా మరోసారి వార్తల్లో నిలిచారు. ఈ సారి ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో పై ఆయన విరుచుకుపడ్డారు. తమ డెలివరీ పార్ట్‌నర్లకు రేటింగ్ ఇవ్వాలంటూ సోషల్‌మీడియాలో జొమాటో పెట్టిన పోస్ట్‌పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగుల శ్రమను గుర్తించి సరైన వేతనం అందిచట్లేదన్నారు. "కొందరు కస్టమర్లు డెలివరీ పార్ట్‌నర్లకు రేటింగ్ ఇవ్వడం లేదు. దీంతో తమ శ్రమకు గుర్తింపు దక్కడం లేదని చాలా మంది బాధపడుతున్నారు" అంటూ 'ఎక్స్' వేదికగా జొమాటో పోస్ట్ చేసింది. దీనిపై కమ్రా స్పందించారు. ఉద్యోగుల కనీస వేతనం, వారి భద్రత గురించి ఏమాత్రం పట్టించుకోని కొందరు రేటింగ్ అడుగుతున్నారంటూ అర్థం వచ్చేలా పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. అయితే కునాల్ కమ్రా జొమాటోపై విమర్శలు గుప్పించడం ఇదే తొలిసారి కాదు. 2024 జూన్‌లో జొమాటో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నప్పుడు సైతం ఇలాగే పోస్టులతో విరుచుకుపడ్డారు. "గత 3 నెలల్లో డెలివరీ ఏజెంట్ల సగటు ఆదాయం, పని గంటలు, డెలివరీ భాగస్వాముల సంఖ్య ఎంత ఉందో ప్రకటించగలరా? చేయలేరు. కానీ ఒక్క రోజులో ఎన్ని బిర్యానీ ఆర్డర్లు వచ్చాయో మాత్రం చెప్తారు" అని అన్నారు.

# మార్చి 24-25న యథావిధిగా బ్యాంకుల సమ్మె

బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహ



కాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.

# యూట్యూబ్ నుంచి కంటెంట్ తొలగించనున్న జియోస్టార్

ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో స్టార్ తన యూజర్లను పెంచుకొనే ప్రయత్నాలు మొదలుపెట్టింది. సబ్‌స్క్రైబర్ల సంఖ్య తగ్గకుండా చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కీలక నిర్ణయం తీసుకోనుంది. వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ నుంచి తమ కంటెంట్‌ను తొలగించేందుకు సిద్ధమవు తోందని సమాచారం. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడిం చినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నా యి. సబ్‌స్క్రైబర్లను పెంచుకొనే వ్యూహంలో భాగంగా యూ ట్యూబ్ వేదికగా ఇప్పటివరకు అందించిన వినోదాత్మక కంటెం ట్‌ను తొలగించాలని జియోస్టార్ చూస్తున్నట్లు తెలుస్తోంది. మే1 నుంచి ఈ నిర్ణయాన్ని అమలుచేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ




విషయంపై సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడా ల్సి ఉంది. జియో సినిమా, డిస్నీ హాట్ స్టార్ విలీనం తర్వాత ఈ జాయింట్ వెం చర్ తీసుకోనున్న రెండో చర్య కానుంది. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్‌ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విలీనం తర్వాత 'జియోస్టార్' పేరిట ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటుచేశాయి. వీటి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లైన జియో సినిమా, డిస్నీ హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చాయి. 'జియో హాట్‌స్టార్' పేరుతో సంయుక్త సేవల్ని అందిస్తున్నాయి. విలీనానికి ముందు రెండు సంవత్సరాల పాటు క్రీడలతో సహా ప్రీమియం కంటెంట్‌ను హాట్‌స్టార్ ఉచితంగా అందించేది. విలీనం తర్వాత ఆ సదుపాయాన్ని తొలగించింది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్లు తీసుకొచ్చింది.




# టాటా ప్రాజెక్ట్స్ రైట్స్ ఇష్యూలో.. టాటా సన్స్ భారీ పెట్టుబడి

గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్..ప్రముఖ ఇంజనీరింగ్, నిర్మాణ సంస్థ అయిన టాటా ప్రాజెక్ట్స్ రైట్స్ ఇష్యూలో రూ.1,432 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. టాటా ప్రాజెక్ట్స్ కూడా దాని వాటాదారుల నుంచి రూ.2,500 కోట్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 1979లో స్థాపించిన టాటా ప్రాజెక్ట్స్..భారత్‌లోని ప్రముఖ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ నిర్మాణ సంస్థల్లో ఒకటి. దీనికి మూడు కీలక వ్యాపార విభాగాలు ఉన్నాయి – ఇంధనం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, పట్టణ మౌలిక సదుపాయాలు, సేవల రంగం. టాటా సన్స్‌కు..టాటా ప్రాజెక్ట్స్‌లో 57 శాతం వాటా ఉంది. మిగిలిన వాటా టాటా పవర్, టాటా కెమికల్స్‌తో సహా ఇతర టాటా గ్రూప్ కంపెనీలకు ఉంది. భారత్‌లో అదిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారు అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో పొందబోయే డివిడెండ్ నుంచి కొద్ది మొత్తాన్ని టాటా సన్స్..టాటా ప్రాజెక్ట్స్‌లో పెట్టుబడి పెట్టనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో టాటా సన్స్.. నుంచి రూ.24,931 కోట్ల డివిడెండ్‌ను అందుకోనుంది. ఈ నిధులు టాటా క్యాపిటల్ రైట్స్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్‌కు, టాటా ఇంటర్నేషనల్‌లో పెట్టుబడులకు కూడా ఉపయోగపడనున్నాయి. ద్వారా 1.50 బిలియన్ల వరకు సేకరించాలనే లక్ష్యంతో గ్రూప్ తన ఆర్థిక సేవల విభాగం టాటా క్యాపిటల్‌ను సెప్టెంబర్ నాటికి లిస్ట్ చేయాలని యోచిస్తోంది.



# మలయాళ ముద్దుగుమ్మకు ఓ వింత ప్రశ్న

## చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక


ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మీ శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ది కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# కేన్స్ 2025 ఉత్సవంలో స్టార్ బోల్డ్ ట్రీట్

ట్యాలెంటెడ్ ఆలియా అప్పటికే రాజీ, హైవే, గల్లీబోయ్, ఉడ్తా పంజాబ్ సహా పలు బ్లాక్ బస్టర్లలో నటించి విలక్షణ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ లో సీతగా హృదయాలను గెలుచుకున్న ఆలియాకు దక్షిణాదినా అభిమానులేర్పడ్డారు. ఫాంటసీ డ్రామా 'బ్రహ్మాస్త్ర'తో మరోసారి సౌత్ ఫ్యాన్స్ కి చేరువైంది. ఆ తర్వాత ఆలియా నటించిన గంగూభాయి కథియావాడీని ఓటీటీల్లో వీక్షించిన ఫ్యాన్స్ తన నటప్రతిభను హ్యాట్సాఫ్ చెప్పారు.

నేడు బాలీవుడ్ లో మోస్ట్ ప్రామిస్సింగ్ నటీమణుల జాబితాలో ఆలియా పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. దీపిక, కత్రిన తర్వాత ఆ రేంజులో పారితోషికం అందుకునే నటిగాను ఆలియా పేరు మార్మోగుతోంది. ఈ శనివారం నాటికి 32 ఏళ్లు నిండిన అలియా భట్ ఫ్రాన్స్‌లో జరిగే %-%కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025%-%కు తొలిసారిగా హాజరవుతున్నట్లు ప్రకటించింది. ఈరోజు ఆలియా పుట్టినరోజు సందర్భంగా కేన్స్‌లో అడుగుపెడుతుండడం తనను ఎగ్జయిట్ చేస్తోందని, అక్కడ పూర్తిగా మేకప్, కాస్ట్యూమ్స్ పరంగా భిన్నమైన ప్రయోగాలు చేయబోతున్నానని వెల్లడించింది. ఏడాది ఆరంభమే మేకప్ సహా పలు విషయాల్లో బోల్డ్ గా ప్రయోగాలు చేస్తున్నానని కూడా తెలిపింది.



# అప్పుడు నేను తప్పు చేశా..

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమధ్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com